బహుళ జాతులు, మతాలు తెగలు ఉన్న దేశాలలో సమాజం స్వరూప స్వభావాలు ఈ సమాజాన్ని గురించి ఈ సెమినార్ చర్చించిందనీ ఇది అన్ని దేశాలలో ఉన్న ఉమ్మడి సమస్యఅనీ సున్నితమైన ఇటువంటి చిక్కు సమస్యను గురించి చర్చించే సాహసం చేయడం ఇదే ప్రథమమని ఇండోనేసియా థాయ్‌ల్యాండ్, భారతదేశంలోని పరిస్థితిని గురించి పరాంగా చర్చించారని శ్రీ ఆదిశేషయ్య చెప్పారు.

ఇండోనేసియాలో చైనావారు అల్ప సంఖ్యాక వర్గంగానే మిగిలి పోయారనీ, మలేషియాలో చైనా వారి పరిస్థితి మరింత విరళంగా ఉన్నదని, అక్కడ విలీనీకరణ మూలంగా జాతీయ సమైక్యత సార్వభౌమత్వం థాయ్‌ల్యాండ్‌లో చైనావారు ఇతరులతో పూర్తిగా కలిసిపోయారనీ ఆర్థికాభివృద్ధి సాధన కృషిలో ఇతరులతో భుజం భుజం కలిపి పనిచేస్తున్నారనీ థాయ్‌ల్యాండ్‌లో వలె అల్ప సంఖ్యాక వర్గాల సంపూర్ణ విలీనీకరణకు ఇతర దేశాలలో అనుకూల పరిస్థితులు లేవని సెమినార్‌లో ఈ దేశాల శాస్త్రజ్ఞులు చెప్పిన అంశాలు ఆదిశేషయ్య ఈ సందర్భంలో ఉదహరించారు.

మతోన్మాదాన్ని ఎదుర్కోవడంలోమలేషియాలో అవలంబించిన పద్ధతి గురించి చెబుతూ మతోన్మాద వర్గాల పార్టీల నాయకులకు అధికార పదవులిచ్చి వారిపై బాధ్యతలు పెట్టడంతో వారు పాలకంగా వ్యవహరించే ప్రమాదం తగ్గిపోయిందనీ ఆయన చెప్పారు

పణాళికాలక్ష్యాల సాధనాలగురించి చెబుతూ మనవన్నీ పేద దేశాలు కాబట్టి ఆహార ధాన్యాల ఉత్పత్తికి ప్రథమ స్థానం మిగిలిన వాని వినియోగ పస్తువుల వుత్పత్తికి ఆ తరువాత స్థానం ఇవ్వాలని. విలాస వస్తువుల వుత్పత్తిపై కఠినమైన ఆంక్షలు విధించాలనీ ఇనుము, ఉక్కు, సిమెంటు, రెయ్యేలు మొదలగు పాతిపదిక అవసరాలకు తగు ప్రాధాన్య మివ్వాలనీ ఆయన సూచించారు.

అమెరికన్ భారతీయ సంఘం సంస్థాపకులు దీని ప్రస్తుత ప్రెసిడెంటు డాక్టర్ మనోరంజన్ దత్త "అమెరికాలో స్థిరపడిన భారతీయుల ఆశలు, ఆశయాలకు ఈ సంఘం ప్రతీకవంటిది, అమెరికాలో తమ ఉనికిని స్థిరపరచుకొనేటు తోడ్పడుటం దీనిలక్ష్యం ఉంటుంది సాధనకు ఈసంగం పలుకార్యక్రమాలను అనుసరిస్తుంది. వీటిలో భారతీయ సాంస్కృతిక కేంద్రకార్యక్రమం; భారతీయ, అమెరికన్ మిత్రులు కలుసుకొనే కుటుంబ సమావేశాలు, విద్య, ఇంజనీరింగ

దేశంలో ఎరువులకు కొరతఉండగా గుజరాత్‌లో మాత్రం పుష్కలంగా నిల్వలు

అహమ్మదాబాద్, జనవరి 5 (పి.టి.ఐ)

బరోడా సమీపానగల గుజరాత్ రాష్ట్రీయ ఎరువుల కంపెనీలో 86 వేల టన్నుల మేర వ్యవసాయిక ఎరువులు పేరుకొనిపోయాయి. ఇవి దాదాపు ఒక నెల ఉత్పత్తితో సమానం.

గత అక్టోబర్ మాసంలో పేరుకుపోయిన ఎరువులనిలువ చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్‌వంటి కొన్నిరాష్ట్రాలు ప్రస్తుతంలో ఎరువులు దిగుమతి చేసుకున్నందున పరిస్థితికొంతమెరుగుపడినదని ఉమ్మడిరంగానగల ఈ కంపెనీ చైర్మన్ శ్రీ అయకృష్ణ హిరాలాల్‌భదాన్ అహమ్మదాబాద్‌నుండి వెళ్లిన పత్రికా విలేకరులతో చెప్పారు

గుజరాత్‌వంటి కొన్నిరాష్ట్రాలలో కరువు పరిస్థితి నెలకొనడం, ఎరువుల సరఫరీ బ్యాంకుల రుణాలపై ప్రతిబంధాలు అమలు ఎత్తివేయడంవల్ల ఎరువుల నిల్వలు పేరుకుపోయాయని ఆయన అన్నారు పేరుకుపోయిన ఎరువుల నిల్వలన్నింటినీ సాధ్యమైనంత త్వరలో పూర్తిగా సరఫరీ చేయగలమని ఆయన తన అభిప్రాయం ప్రకటించారు.

1967 లో కంపెనీ ప్రారంభమైన నాటి నుండి ఇంతవరకు ఎక్కువ అంటే 86 వేల టన్నుల ఎరువులను గత నెలలో నేడు రవాణా చేసినట్లు కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎం.డి. రాజపాల్ చెప్పారు.

ఒక దిక్కు ఈ కంపెనీలో ఎరువుల నిల్వలు పేరుకొనిపోగా మరో దిక్కు దేశంలో సంక్షేమం టన్నుల ఎరువులు కొరతగా ఉన్నది.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, జనవరి 5

జోగిపేటలోని జోగిపేట సహకార భూమి తనఖా బ్యాంకు యాజమాన్యానికీ, అక్కడి ఉద్యోగి శ్రీ బి. బాలయ్యకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని కేంద్రీకరించి విచారణ హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

ఎక్స్‌అఫీషియో డైరక్టరుకార్యాలయము
నెహ్రూజూలాజికల్‌పార్క్, హైదరాబాదు.

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు నెహ్రూజూలాజికల్ పార్క్‌లో రెండు ఐస్-క్రీమ్ స్టాలు ఐదవ నడుపుటకు

21-1-1975 నుండి 20-1-1976 తేదీవరకు ఒక సంవత్సరం గడువుకు నెహ్రూజూలాజికల్ పార్క్‌లో రెండు ఐస్ క్రీమ్ స్టాలు ఐదవను నడుపుటకు టెండర్లు టెండర్లు 9-1-75 వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలవరకు ఆహ్వానింపబడుచున్నవి టెండరు ఫారాలను దిగువ సంతకం చేసినవారి కార్యాలయము నందు పనిచేయు ఏ రోజైనా కార్యాలయపు వేళలో ఒక్కొక్కదానికి రు. 1/- చెలించి పొందవచ్చును.

టెండర్లు 9-1-1975 వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు టెండర్లు వేసిన వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

ప్రతి టెండరుకు రు. 200/- ల ధరావతు పెకాన్ని దిగువ సంతకం చేసినవారికి చెల్లించి సవరు చలానను టెండరుతో జతపర్చాలి. ధరావతు పెకం గెలుపొందని టెండరుదారులకు వాపసు చేయబడును మరియు గెలుపొందిన టెండరుదారు విషయంలో ధరావతు పెకం టెండరు పెకం పాక్షికి చెల్లింపుకుగాను సరిచేయబడును. మరియు గెలుపొందిన టెండరుదారు పూర్తి టెండరు పెకాన్ని ఒకే మొత్తంగా లేదా ప్రారంభించేముందు చెల్లించాలి

ఇతర వివరాలు మరియు కాంట్రాక్టు నిబంధనలను ఎక్స్ అఫీషియో డైరెక్టర్, నెహ్రూ జూలాజికల్ పార్క్, కార్యాలయమునుండి పనిచేయురోజులల్లో కార్యాలయపు వేళల్లో పొందవచ్చును.

సం/- ఎక్స్‌అఫీషియో డైరక్టరు
తరపున
నెహ్రూజూలాజికల్‌పార్క్, హైదరాబాదు
(DIPR/918/CL)

పరిఅధికదిగుబడికి జీవశాస్త్ర ప్రక్రియ

న్యూఢిల్లీ, జనవరి 5 (పి.టి.ఐ)

నీలితుక్కుపచ్చరంగులు కలసిన శైవలాలు అనే ఒకరకం వాటలాంటి జీవపదార్థం కలపడం కారణంగా పొడుకుంగా పరిధాన్యాల ఉత్పత్తిని పెంచవచ్చునని భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థకు చెందిన జీవశాస్త్రజ్ఞులు డాక్టరీ శ్రీ ఎస్. వెంకటరామన్ నేడుఇక్కడతెలియజేశారు

ఐ ఆర్-8 ఐ.ఆర్. 20 జయమొదలైన ధాన్యాలు ఈ విధంగా అధికదిగుబడినిఇవ్వాయి. నత్రజని మొదలైన ఎరువులువేసినందువల్ల ఈ శైవలాలు నశించవనికూడా డాక్టరీ వెంకటరామన్‌చెప్పారు

ఇండియన్ సైన్స్ కాంగ్రెసులో ప్రసంగిస్తు ఆయన పై విషయాలు చెప్పారు ధాన్యం ఉత్పత్తి పెంపుదలకు సంబంధించిన అధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ ప్రక్రియద్వారా అధికదిగుబడిన పొదిసున్నట్లు ఆయన వివరించారు.

వైద్యనాథ ఆయుర్వేద భవన్ ఉత్పత్తి కేంద్రం బెంగుళూరులో ఏర్పాటు

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, జనవరి 5

ఆయుర్వేద యునాని మందులు తయారుచేసే వైద్యనాథ ఆయుర్వేద భవన్ త్వరలో బెంగుళూరులో మరో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నారు

భవన్ డైరెక్టర్ శ్రీ సురేష్ కుమార్ శర్మ నిన్న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఈ విషయం చెప్పారు. దేశంలో 40 వేల దుకాణాల ద్వారా తమ మందులు విక్రయం చేస్తున్నారనీ, విదేశాలకుకూడా సరుకులు చేస్తున్నారని ఆయన చెప్పారు.

ఎర్రపళ్ళపొడిని తయారుచేసే ఈ భవన్ పరిశోధనా కేంద్రాలనుకూడా నెలుపుతున్నది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో భవన్ ఏర్పాటుచేసిన స్టాలుకు కివి రాష్ట్ర పురుషోత్తమదేవ్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

నేటిసాయంత్రం సికిందరాబాదులో నీటి సరఫరా నిలిపివేత

సికిందరాబాద్, జనవరి 5

సికిందరాబాద్ కాక్‌టవర్‌వద్ద మెయిన్ పైప్‌లైన్ నిర్మాణంకోసం రేపుసాయంత్రం దిగువ ప్రాంతాలకు నీటిసరఫరా నిలిపివేయబడుతుందని నగరకార్పొరేషన్ ప్రకటించింది. పెద్దర్‌మాస్టర్‌రోడ్, (సింధీకాలనీ) సర్దార్ పటేల్‌రోడ్ సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్, కుమార్‌వాడా, హోడా మార్కెట్ అశోకనగర్, జనరల్‌బజార్, టోలాకోలబజార్ తకాసిగూడా, రాంగోపాల్‌పేట.

శ్రీశైలానికి ఆర్. టి. సి. బస్సులు

శ్రీశైలం, జనవరి 5

యాత్రికుల సౌకర్యార్థం ఈ నెల ఒకటవ తేదీనుండి శ్రీశైలం దేవస్థానికి ఆర్.టి.సి అధికారులు రెండవ బస్సును కూడా నడుపుతున్నారు. ఈ బస్సులు హైదరాబాదులో ఉదయం 6.30కి, మధ్యాహ్నం 2.30కి బయలు దేరతాయి. శ్రీశైలంలో ఈ బస్సులు ఉదయం 6గంటలకు మధ్యాహ్నం2.30కి బయలుదేరతాయి.

కోనాపురం దుర్గాదేవి దేవాలయ కమిటీ

రామాయంపేట, జనవరి 5

రామాయంపేట బ్లాకు, కోనాపురం గ్రామంలో మహాంకాళి మాత, దుర్గాదేవి దేవాలయ కార్యవర్గాన్ని ఇటీవల ఏర్పాటు చేశారు. శ్రీయుతులు పెండ్యాల ఎల్లయ్య అధ్యక్షులు. ఎం. వెంకటరావిరెడ్డి ఉపాధ్యక్షులు. కె. రామ్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి. ఎం. నరసింహారెడ్డి సహాయ కార్యదర్శి. పి. పోచయ్య సంయుక్త కార్యదర్శి ఎం. వెంకటకృష్ణారెడ్డి కోశాధికారి.

సైదాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాదు, జనవరి 5

బాన్సువాడతాలూకా జలాల్‌పూరు గ్రామ సమీపంలోనున్న సైదాపూర్ రిజర్వాయర్ నిర్మాణంకొరకు పర్యవరగడం, డబ్బు కేటాయించడం జరిగి దాదాపు 7 సంవత్సరాలు జరిగినా, పనిమాత్రం యింకా పూర్తిగా కాలేదు వ్యర్థంగా కాగులో పోతున్ననీటిని నిలువచేసే 2 వేల ఎకరాల భూమిని సస్యశ్యామలం చేయగల సైదాపూర్ రిజర్వాయరు నిర్మాణం నిజాంసాగర్ నీటికి నోచుకోలేని ఈ పాంతప్రజానీకానికి ఆయువుపట్టు. తక్కువ ఖర్చుతో, ఎక్కువలాభాన్ని పొందగలిగిన ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలకు కలిగించాలనీ, గామస్తులు ప్రభుత్వాధికారులకు ఎన్నోవిన్నపాలు పంపుకొన్నారు

సైదాపూరు రిజర్వాయరులాంటి ప్రయోజనకరమైన చిన్ననీటి వనరులను సత్వరమే ప్రభుత్వము చేపట్టాలని, చుట్టుగ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు.

విజయవాడ నాటక పోటీలలో 'మహా ప్రస్థానానికి బహుమతి

విజయవాడ, జనవరి 5

విజయవాడ నోవల్టీక్లబ్ అండ్ విజయ సొసైటీవారి ఉత్సవాలసందర్భంగా గతవారం సాంఘిక నాటకాలపోటీలు జరిగాయి ఈ పోటీలలో హైదరాబాదు శ్రీ కళానికేతన్ వారి మహాప్రస్థానం నాటకానికి ప్రథమ బహుమతి విజయవాడ సత్యకళానికేతన్ వారి "మహనీయులు"కు ద్వితీయ బహుమతి లభించాయి

ఈ పోటీలలో బహుమతుల నిర్ణయం బ్యాలెట్ పద్ధతిలో జరిగింది. ప్రేక్షకులే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి తీర్పు చెప్పడం ఒక విశేషం. పోటీలలో మొత్తం 8 నాటకాలు ప్రదర్శించబడ్డాయి

సొసైటీ వజ్రోత్సవాల సందర్భంగానే రాష్ట్రంలోని కళాశాల విద్యార్థులకు, విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి నేటి సమాజ సమస్యల పరిష్కారంలో యువతరం నిర్వహించవలసిన పాత్ర అన్న అంశంపై ఈ పోటీలు జరిగాయి ప్రథమబహుమతి విజయవాడ కళాశాలకు చెందిన శ్రీ చిట్టూరి వెంకటకృష్ణరావుకు ద్వితీయ బహుమతి గుంటూరు ఎ.సి. కళాశాలకు చెందిన శ్రీ జి. వి. శ్యామసుందరికు లభించాయి వివిధ పాంతాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు, విద్యార్థినులు ఈ పోటీలలో పాల్గొన్నారు

కిరాయి చెలించమని జిల్లాపరిషత్తు చైర్మన్‌కు కార్యదర్శి నోటీసు

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, జనవరి 5

జిల్లాపరిషత్తు చైర్మన్ ప్రస్తుత కార్యదర్శుల మధ్య విభేదాలు తీవ్రమైనట్టు వచ్చాయి.

కాందరు పంచుళ్ళ ట్రావ్లర్ విషయమై మనస్పర్థలుకలిగి, తీవ్రంగా పరిణమించాయి

జిల్లాపరిషత్తు చైర్మన్ క్వార్టర్స్ కిరాయి వగైరా మొత్తంకలిపి 44 426 రూపాయలు బాకీవున్నారని త్వరగా చెల్లించాలని కోరుతూ కార్యదర్శి చైర్మన్‌కు నోటీసు పంపారు. నోటీదానినితీసుకొనుటకు చైర్మన్ నిరాకరించారు. కార్యదర్శి నోటీసును వారి క్వార్టర్స్ ముఖద్వారానికి అంటించారు. జిల్లాపరిషత్ చైర్మన్‌క్యాంప్ క్లర్కుకునుకూడా సస్పెండుచేస్తూ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు.

చైర్మన్‌పంపిన రహస్య రిపోర్టుపై కార్యదర్శి బదిలీ జరిగింది. కాని చైర్మన్ ప్రత్యర్థుల ప్రయత్నంవల్ల, కార్యదర్శి బదిలీ అపివేయబడిందట.

కాలుష్యం దుష్ఫలితాలపై శాస్త్రజ్ఞుల ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 5 (పి టి ఐ)

కాలుష్యంవల్ల సంభవిస్తున్న దుష్ఫలితాలపట్ల ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొంటున్న శాస్త్రజ్ఞులు నిన్న ఆందోళన ప్రకటించారు.

గోరఖ్‌పూర్ వద్దగల బిల్వా సదస్సులో ఎరువుల ఫ్యాక్టరీలనుండి వచ్చే ముడుగులను చేపలు నశిస్తున్నాయి

డాక్టర్ జి ఎస్ ఖరా, డాక్టరు కృష్ణ గోపాల్ ఈ విషయం చెప్పారు.

ఒక క్రమపద్ధతి లేకుండా పరిశ్రమల్ని అభివృద్ధి పరచడంవల్ల, పట్టణాల విస్తరణవల్ల పూనాలోనూ పరిసర పాంతాలలోనూ కాలుష్యప్రభావం ఎక్కువగా కనిపిస్తున్నదని పూనా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టరీ జి.డి. తోనాపీ డ్యాక్టరీ విజయికో హోటళ్ళ చెప్పారు మంచినీటిని విషతుల్యం చేస్తున్న కొన్ని పదార్థాలను కనుగొన్నట్లు కూడా వారు తెలియజేశారు

సహజమైన నీటి వనరులు, చెరువులు సూక్ష్మక్రిమాలకు అలవాలమై, ప్రమాదకరంగా పరిణమించాయని వారు చెప్పారు.

సైనిక వైద్యశాఖ డైరెక్టర్‌గా ఆదిశేషయ్య

న్యూఢిల్లీ జనవరి 5

లెఫ్టినెంట్ జనరల్ ఎన్ ఆదిశేషయ్య నిన్న ఇక్కడ సైనిక వైద్యశాఖ నిమంత్రణాధికారిగా వదని స్వీకరించారు.

ఇంతకు ముందు వరకు ఈ పదవిలోనున్న లెఫ్టినెంట్ జనరల్ పి ని. రమణయ్య నిన్న పదవీ విరమణ చేశారు లెఫ్టినెంట్ జనరల్ ఆదిశేషయ్య 1916లో జన్మించారు మద్రాసు వైద్య కళాశాలలో చదువుపూర్తి అయిన తర్వాత సైన్యంలో చేరి 1941 జూలైలో కమిషన్ పొందారు. బర్మా జావా మలయాలలో జరిగిన యుద్ధాలలో విధులు నిర్వహించి ప్రశంసలు పొందారు. 1978 ఏ ఐవరి నెలలో అయకు మేజర్ జనరల్ హోదా లభించింది. అప్పుడాయన సైనిక వైద్యశాఖ ఉప నిమంత్రణాధికారిగా నియమితులు అయ్యారు.

సంజీవరెడ్డినగర్‌లో పాటలపోటీలు

హైదరాబాద్, జనవరి 5

సంజీవరెడ్డినగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన మహేష్ స్కూలు ఆవరణలో పాటలు, ఏకపాత్రాభినయం పోటీలు జరుగుతాయి. శ్రీ కె నరసింగరావు అధ్యక్షత వహిస్తారు.

ఇరాక్‌లో భారతసమాచార రాయబారి

న్యూఢిల్లీ, జనవరి 5

ఇరాక్‌లో భారత సమాచార రాయబారిగా నియమితులు అయిన శ్రీ రమేష్ భండారీ తమ అధికారం నియామక పత్రాలను ఈ నెల 2వ తేదీన బాగ్దాద్‌లో ఇరాక్ రిపబ్లిక్ అధ్యక్షులు ఫిల్ మార్షల్ అహమ్మద్ హసన్ అల్‌బకరీకు సమర్పించారు ఆదే సందర్భంలో శ్రీ భండారీ ఇరాక్ అధ్యక్షులతో కలుసుకొని సంభాషణలు జరిపారు ఈ సమావేశంలో ఇరాక్ పభుత్వ విదేశ వ్యవహారాల శాఖ మంత్రి కూడా హాజరు అయ్యారు.

చెరకు ధర సమస్యపై నేడు నిజామ్ ఫ్యాక్టరీ చర్చలు జరిపే సూచన

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాదు, జనవరి 5

హైదరాబాదులో గత తేదీన జరుగుతున్న నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ డైరక్టర్ల బోర్డు సమావేశంలో చెరకు ధర పెంచే విషయమై చెరకు పండించే రైతుల సంఘం సమర్పించిన కోర్కెలను తప్పనిసరిగా జరుగుతుందని తెలుస్తోంది. దక్షిణ ధరలన్నుకు కనీసం 150 రూపాయలు కావాలని కోరుతూ రైతుల ఫ్యాక్టరీలకు కొన్ని రోజులు చెరకు తోలలేదు

ఫ్యాక్టరీ డైరక్టర్ల బోర్డు సమావేశం జరిగే సమయంలో చెరకు ఉత్పత్తి దారులు హైదరాబాదువచ్చి ముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రిని కలసి చెరకు కనీస ధర విషయంలో దర్శించవ గలరని తెలుస్తుంది.

నల్లగొండలో కాంగ్రెస్ సంస్థాపన దినోత్సవం

నల్లగొండ, జనవరి 5

నల్లగొండజిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యములో ఇటీవల కాంగ్రెస్ పార్టీసంస్థాపన దినోత్సవం జరుపబడింది. జిల్లా కాంగ్రెస్ కార్యాలయఆవరణలో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి పి రాజరత్నం కాంగ్రెస్‌పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరంజరిగిన కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీఅబ్దుల్‌లతీఫ్ 1885డిసెంబర్ 28వ తేదీన కాంగ్రెసువారీ ప్రభవించిననాటనుండి ఇటీవలి కాలంవరకు పార్టీ చరిత్ర ఈ నాటి దేశకాలపరిస్థితులు కాంగ్రెస్‌వాదుల కర్తవ్యం మున్నగు విషయాలపై ఉపన్యసించారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శి శ్రీ సయ్యద్‌లతీఫ్ మాసర్ జాతీయ గేయాలను ఆలపించారు

సమావేశానికి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ సి. మల్లారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బాద గోపాల్‌రెడ్డి మున్నగు పముఖులు పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు హాజరైనారు

ఆర్మూరులో చేనేత సహకార సంఘాల సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, జనవరి 5

నిజామాబాదు ఆదిలాబాదు జిల్లాలకు చెందిన పవర్‌లూమ్ హాండ్‌లూమ్ చేనేత సహకారసంఘాల సమావేశం ఆర్మూరులో 10వ తేదీన ప్రారంభింపబడగలదని, నిజామాబాదులోని హాండ్‌లూమ్ అసిస్టెంటు డైరెక్టర్ ఇందులో పాలొని పసంగించగలరని, చేనేత సహకార సంఘాల జిల్లా నాయకులు శ్రీ పడిగ శివలింగు పత్రికా ప్రతినిధులకు చెప్పారు

ఆర్మూరులో నిర్మాణంలో నున్న శ్రీ రామా సైజింగ్, వార్పింగ్ కో ఆపరేటివ్ సొసైటీ కవన గోదాముల నిర్మాణం కూడా చురుకుగా సాగుతున్నదని, వీటి నిర్మాణానికి కావలసిన సిమెంటు, ఇనుము పర్మిటు లభించిందని, కోఆపరేటివ్ శాఖలోని ఒక సీనియర్ అధికారిని కార్యదర్శగా నియమించడం జరిగిందని కూడా శ్రీ పండిత్ శివలింగు చెప్పారు.

సికిందరాబాద్ హ్యూమానిటేరియన్ యూత్స్ అసోసియేషన్

సికిందరాబాద్, జనవరి 5

సికిందరాబాద్ హ్యూమానిటేరియన్ యూత్స్ అసోసియేషన్ ద్వితీయ వార్షిక సర్వసభ్య సమావేశము ఇటీవల కళాసిగూడ ప్రభుత్వోన్నత పాఠశాల శ్రీసుందర్ రావ్ దూబే అధ్యక్షతన జరిగినది. సంస్థ పోషకులైన శ్రీ గోపాల్ రావు నాయుడు పర్యవేక్షణలో 1975-76 నకు ఈ దిగువవారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ కస్తూర్‌చంద్ జాబక్ ఉపాధ్యక్షులు శ్రీ సుందర్‌రావ్ దూబే శ్రీ పి సూర్యప్రకాశ్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సత్యనారాయణ, అర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ పరమేశ్వర్, సంయుక్త కార్యదర్శులు శ్రీ లోకేశ్వర్‌రావ్ శ్రీ డి. వేంకటేశ్వర్‌రావు. కోశాధికారి శ్రీ ఎ పాండు. కార్యవర సభ్యులు శ్రీయుతులు నారాయణ, సుధమజ్మదార్, మోహన్‌రావు, ప్రభాకర్, శ్రీనివాస్‌రావ్, విశ్వనాథ్‌రావ్ యాగానంద్.

ప్రతి జిల్లాలో ఒక భారీ పరిశ్రమ ఏర్పాటుకు యోచన

సదాశివపేట సభలో మంత్రి జనారెడ్డి ప్రకటన

సంగారెడ్డి, జనవరి 5

వచ్చేమూడు సంవత్సరాల కాలంలోను పతిజిల్లాలోను కనీసం ఒక భారీపరిశ్రమను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ జనారెడ్డి ఇటీవల సదాశివపేటలో బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

పతిరాష్ట్రంలోను ఒక భారీ పరిశ్రమ ఉండే దానివలనే అనేక అనుబంధ పరిశ్రమలు వెలుస్తాయి. దానివల్ల హార్టికల్చరింగ్ సౌకర్యాలుకూడా పెరుగుతాయని ఆయన అన్నారు. నిరుద్యోగసమస్య పరిష్కారానికి ఈ విధంగా పరిశ్రమలస్థాపన తోడ్పడగలదన్నారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన యువకులు భారీగాతయారవుతున్నారు. వీరు పభుత్వపథకాన్ని వినియోగించుకోవాలని మంత్రి సలహాఇచ్చారు.

ప్రస్తుత పరిస్థితులలో పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడం క్షేమకరమని వ్యాపారవేత్తలకు మంత్రి సలహా ఇచ్చారు పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయడంవల్ల ఎన్నోరాయితీలు లభించగలవని మంత్రి చెప్పారు.

పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పి. రామచంద్రారెడ్డి సన్మానానికి సమాధానంచెపుతూ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ఇప్పుడు పరిస్థితులు చాలా అనుకూలంగాఉన్నాయన్నారు వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుచేసేవారికి 15 శాతం సబ్సిడీ లభిస్తుందని చెప్పారు.

విద్యార్థులు రాజకీయాలలో జోక్యం చేసుకోక చదువులపైనే దృష్టిపెట్టాలని హితవు చెప్పారు.

పట్నాసమరకు మాజీశాసన సభ్యులు శ్రీ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

మరణించిన వ్యక్తికి ప్రమోషన్

దమోలీ, జనవరి 5 (హిస)

బాలాదినాలకు పూర్వమే మరణించిన ఒకవ్యక్తికి విద్యాశాఖ ఉన్నతపదవిలోకి ప్రమోషనన్‌చేస్తూ బదిలీ ఉత్తరువులు జారీ చేసింది

స్వర్గీయ సయ్యద్‌రజాను ఒక ఉన్నత పాఠశాలనుండి మరొక పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిగా నియమించి, బదిలీచేసింది, సయ్యద్‌రజా ఎంతకాలానికి పదవి స్వీకరించినట్టు రిపోర్టు రాకపోయినప్పటికి, విద్యాశాఖ ధర్మాపు జరుపగా సయ్యద్‌రజా బదిలికి వారంరోజులక్రితమే మరణించినట్టు బయటపడింది

విద్యాశాఖగల రెండువేలమంది సయ్యద్ రాజాకు పంపుతున్న ప్రధానోపాధ్యాయుని పేరవం ఎవరు స్వీకరిస్తున్నారో అంతుపట్టలేదు

మాధవీ ఆర్ట్స్ అసోసియేషన్

హైదరాబాద్, జనవరి 5

మాధవీ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులందరు సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ ఎ మల్లేశ్ ఉపాధ్యక్షుడు: శ్రీ పాండురంగారావు కార్యదర్శి: శ్రీ పోతేశ్వరావు సహాయకార్యదర్శి: శ్రీ విద్యాసాగర్‌రావు కోశాధికారి: శ్రీ కుమార్ గ్రంథాలయ పర్యవేక్షకుడు: శ్రీ హనుమంతరావు పాత్రికేయ సాంస్కృతిక కార్యదర్శి: విజయరామారావు.

ఫెయిర్ ప్రైస్ కాత్ స్టోర్స్, అబిడ్‌రోడ్, హైదరాబాద్ * ఫెయిర్ ప్రైస్ క్లాత్ స్టోర్స్, 66 మహాత్మాగాంధీరోడ్ సికిందరాబాద్ * తాండెపు బదర్స్ లీపింట్‌రోడ్, విజయవాడ * సుధ, మెయిన్ బజార్, విజయవాడ * తాండెపు బదర్ టంకరోడ్, నెల్లూరు * బాబూ టెక్స్‌టైల్స్ మెయిన్‌రోడ్, మచిలీపట్నం * వెంకటేశ్వర టెక్స్‌టైల్స్ పార్క్‌రోడ్ గుంటూరు * భాస్కర్, గాంధీరోడ్ తిరుపతి * హీరావత్ టెక్స్‌టైల్స్, 23-15-77, మెయిన్‌రోడ్, విశాఖపట్నం * వెంకటేశ్ ఎస్టాబ్లిషర్ సుభాష్‌రోడ్, కాకినాడ * శ్రీ పద్మా టెక్స్‌టైల్స్, మెయిన్‌రోడ్, రాజమండ్రి * అన్నవరపు బ్రదర్స్ టౌన్‌రోడ్, తెనాలి * తిరుమల టెక్స్‌టైల్స్, మెయిన్‌రోడ్, పాలకొల్లు.

గృహిణులారా! మీ వంట గదికి వెలువల ఎక్కువ సమయాన్నిగడపండి! స్టీల్‌ప్యాలస్‌లో మీకు పనికివచ్చే పరికరాల వసువులు గలవు. అవి మిమ్మల్ని వంట గదిలోగాక ఎక్కువ సమయం మీ డ్రాయింగ్‌రూమ్‌లో గడిపేలా మీకు తోడ్పడుతాయి!
మీకు కావలసిన కిచెన్‌వేర్ మరియు కటిలరీకి వివ్వేయండి!
Steel Palace
హోటల్ ప్యాలస్‌బిల్డింగ్
నాంపల్లి స్టేషన్‌రోడ్
హైదరాబాదు. ఫోన్: 52808
మా 'సులభ వాయిదా పథకం'లో చేరండి!
ఉచిత బహుమతులను పొందండి

వింతలు విశేషాలు

ముంతి పంటనిచ్చే కొత్త మందు

సాధారణంగా మొక్కల పెరుగుదలను ఒక క్రమంలో పెంచే రసాయన పదార్థాలు అయా మొక్కలలోనే సహజ సిద్ధంగా ఉంటాయి మొక్క పెరుగుదలను ప్రతి దశలోనూ ఈ రసాయనాలు ఒక పద్ధతిలో జరిగేలాగా తోడ్పడుతాయి విత్తనం మొలకెత్తటం మొదలుకొని పెరిగి పూలు పూచి కాయలుకాచి పండుకొచ్చి, ఎండబారిపోయే వరకు ఇవి దాని జీవితాన్ని క్రమపరిచి నడిపిస్తుంటాయి.

మరి ఇప్పుడేమో అమెరికాలో కృత్రిమంగా ఇందుకు పనికివచ్చేమందు దుతయారు చేసి అమ్ముతున్నారు. అంబర్ (పెన్సిల్వేనియా రాష్ట్రం)లో ఉన్న అమ్ కెమ్ (ప్రొడక్ట్సు లిమిటెడ్ అనే సంస్థ 'ఈథ్రల్' అనే మందును తయారు చేసి అమ్ముతున్నది.

దీనిలో కార్బన్ మం (సాన్సర్ యాసిడ్) ఉంటుంది. ఇది విషరహిత సైనది ఈ మందు మొక్కలకు ఉపయోగించినట్లయితే మొక్కలలో సహజ సిద్ధంగా ఉండే ఎతిలిన్ అనే హార్మోన్ పదార్థాన్ని విడుదల చేస్తుంది మొక్కకు యీ ఎతిలీన్ చేయటంవల్లనాలు ఉపయోగాలుంటాయని దీనిని తయారు చేసినవారు చెబుతున్నారు. చేరుసెనగ మొలకెత్తటానికి, మంచి కాపు ఇవ్వటానికి యీ మందు తోడ్పడుతుంది. యాపిల్, అనాస (పైనాపిల్) తోటలకు వేసినట్లయితే బాగా పూతకాసి, మంచికాపునిస్తుంది. టొమాటో చెర్రీ, అతి పీచిపండ్లు ద్రాక్షమామిడి వారికి మిరియాల తోటలకు యీ ఎతిలీన్ వేసినట్లయితే త్వరగా, తోట అంతా సమంగా పండుకు వస్తుంది కాయ అట్టా దీనివల్ల అనేక రకాల పంటలకు ఇది ఎంతో ఉపయోగకారిగా ఉండుందని అంటున్నారు.

రోగ నిరోధానికి తోడ్పడే హార్మోనులు

మెదడు మొదటిలో వుండే ఒక గ్రంథి (పినియల్ గ్లాండ్) లో పుట్టే ఒక కొత్త హార్మోనును కనిపెట్టినట్లు ఒక వైద్య శాస్త్రజ్ఞుల బృందం వెలడించింది. మానవ శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంపొందించే రక్షణ బాలా అవసరం గనుక ఇది అద్భుత రక్షణ కల్పించే జీవకణాలకు మెదడు గ్రంథిలో ఉత్పత్తి అయ్యే ఈ కొత్త హార్మోను, దేహంలోని రక్షణ శక్తులను గుర్తించి సవివరంగా తెలుసుకోడానికి బాలా సహాయకారి అవుతుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు లాస్ వెగాస్ (నెవాడా రాష్ట్రం)లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలోనూ ఈ నివేదికను సమర్పించారు. పెనిసిలిన్, అంగాలను మార్చిడి చేసే శస్త్రచికిత్సలో అంతర్జాతీయ నిపుణులు బాలా మంది సభ్యులు. వీరందరికి ఇటువంటి కొత్త పరిశోధనా వలికాలు బాలా సహాయకారిగా వుంటాయి

ఈ కొత్త హార్మోను దేహంలోని అద్భుతమైన నిరోధక శక్తిని కావలసినప్పుడు హెచ్చించడానికి, లేదా తగ్గించడానికి వినియోగపడుతుంది గనుక అవసరాన్ని బట్టి ఈ శక్తిని హెచ్చించడానికి, లేదా తగ్గించడానికి వైద్యులకు బాలా సహాయకారి అవుతుందని శాస్త్రజ్ఞులు ఆశిస్తున్నారు

మానవ దేహంలో ఉన్న నిరోధక శక్తి వ్యవస్థ దేహంలో కొత్తగా పుట్టే పుట్టుకురుపు కణాల నుండి దేహాన్ని పరిరక్షించడానికి ఇదివరకు ఒకసారి దేహంలో ప్రవేశించిన క్రిములను ఎదిరించడానికి, రక్షణ శక్తి వృద్ధిచేయడం, అంటువ్యాధులు సోకకుండా పోరాడడం వంటి కార్యాలు చేస్తూండటానికి ఉపయోగపడుతుంది. ఒక దేహంలోని అంగాలను మరొక దేహంలో అమర్చినప్పుడు, గ్రహీత దేహంలోని రోగనిరోధక శక్తులు ఆ కొత్త అంగంలోని సరాలతో అతి శక్తివంతంగా ఎదిరించిపోరాడుతాయి. కనుకనే, రోగ నిరోధక శక్తుల గురించిన కొత్త వివరాలు అంగాలను మార్చిడి చేసే నిపుణులకు, బాలా ఆసక్తికరంగా ఉంటాయి దేహ లోని రోగనిరోధక శక్తులను మందుల సహాయంతో అరికట్టకపోతే, సర్వసాధారణంగా, ఆ కొత్తగా వాటిన అంగాలను తిరస్కరించేస్తాయి దేహాంతర్గత నిరోధక శక్తులు దేహంలో ఉండే రోగ నిరోధక శక్తిలో ఒకదానిపై రెండవది పనిచేసే రెండు నిశ్చితమైన భాగాలుంటాయి అని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు మొదటిరకం, రోగ క్రిములను, అంటువ్యాధి క్రిములవల్ల వ్యాధులు రాకుండాను ఎదుర్కొని పోరాడే ప్రధాన శక్తులుగా పనిచేస్తాయి కేన్సర్ కణాలను వృద్ధి కాకుండా అరికట్టడం, పెనిసిలిన్ వంటి పేరేపకాలకు 'ఎలర్జీ' పుట్టకుండా, పెనిసిలిన్ అతుకబడే అంగాలలోని పరాలకు పరిహార దర్శనను రేకెత్తించడం వంటి పనులు చేస్తుంది రెండవరకం అని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. ఈ రెండవ రకం పనికి సంబంధించినదే దెమన్ గ్రంథి అని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

వానపాములకు కాలుష్య ప్రమాదం

నగరాలలో నివసించే ప్రజలు రకరకాల సేరాలు, అజాగ్రత్తగా పడిపోయే వాహనాల కలుషిత వాతావరణం వంటి బెదరంతకు గురి అవుతుంటారు. యీ బాధలు అంతవుంటూ తప్పవు ప్రధానంగా అకార్డు కడితే పొగ వానపాములకు ప్రమాదకారి.

"పాకిస్తాన్, చైనా దాడి చేసే అవకాశం లేదు"

మాజీ వైమానికదళాధిపతి పి.సి.లాల్ ప్రసంగం

పూనా, జనవరి 6 (పి.టి.ఐ)

అయుధాలు, సైనిక సామగ్రి అధునికీకరణసమర్థమైన పాలింగ్ ఎదివిధేశ పరిస్థితులనైనా ఎదుర్కొనగలిగేలా భారత రక్షణశక్తిని సమర్థవంతం చేయాలని వైమానికదళ మాజీ పధానాధికారి ఎయిర్‌చీఫ్ మార్షల్ పి.సి. లాల్ తెలిపారు

పద్మావతి ప్రతిష్ఠాన ఉపన్యాస పరంపరలో భాగంగా నిన్న సాయంత్రం జాతీయ రక్షణకు సంబంధించిన కొన్ని అంశాలపై ఆయన ప్రసంగించారు సమీప భవిష్యత్తులో మనదేశంపై పాకిస్తాన్ గాని చైనాగాని దాడిచేసే ప్రమాదం లేదని చైనాకు హిందూమహాసముద్ర ప్రాంతంలో సన్నిహితమైత్రి దేశాలు కొన్నిఉన్నాయి పాకిస్తాన్‌కు ఒక అలాంతర్గామి ఉన్నా దానికి కలిగే పయోజనం స్వల్పమైనదనని ఆయన అన్నారు.

కోస్తా రక్షణవ్యవస్థకు అభివృద్ధి పరచవలసిన అవసరాలను ఆయన వివరించారు వారిగ సైనికదళాలు సుశిక్షితమై తగినంత ఆయుధ సామగ్రిని కలిగివున్నాయని సరిహద్దులనుండివచ్చే ప్రమాదాన్ని అవి సమర్థంగా ఎదుర్కొనగలవని చైనీస్ సైనికులు ఆహారం లేకుండా కూడా కొన్ని రోజులపాటు పోరాడగలరని స్థానికపరిస్థితులకు అనుగుణంగా అలాంటివి త్వరగా సర్దుకొనిపోగలరని ఎయిర్‌చీఫ్‌మార్షల్ పి.సి. లాల్ వివరించారు

బంగ్లాదేశ్ విముక్తిపోరాట సందర్భంగా భారత వైమానికదళాన్ని పర్యవేక్షించిన పి.సి. లాల్ భారత సైనికదళాలశక్తి సామర్థ్యాన్ని పాకిస్తాన్ అవగాహన చేసుకొనగలిగిందని బంగ్లాదేశ్ పోరాటంలో పాకిస్తాన్ బలాలకు జరిగినట్టు సరవరాలు అందలేదని ఇప్పుడు అఫ్ఘానిస్తాన్‌తో పాకిస్తాన్ సంబంధాలు సరిగ లేవని ఆయన అన్నారు.

సరియైన రాజకీయ నిర్ణయాలతోపాటు రక్షణ ఏర్పాటును సమర్థంగా చేయాలని సైనిక విమాన నౌకాదళాలాంతర్గత పన్నెహిత సహకార సంబంధాలుండాలని అధునిక సైనికసామగ్రినిసంతరించుకొనడంవల్ల ఎదిపోరాటాలలోనైనా మనబలాలు విజయాన్ని సాధించగలమని పి.సి. లాల్ అన్నారు.

మద్నూరుకు తాలూకా ప్రతిపత్తి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞాపన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 6

బాసా పాంతాల నిర్మాణం జరగినవుడు మహారాష్ట్ర నుండి ఆంధ్ర ప్రాంతానికి వచ్చిన మద్నూరు యిప్పటి వరకు సబ్ తాలూకాగా వ్యవహరిస్తున్నది

మద్నూరులో తహసీలు మున్సిఫ్ కోరు నెలకొల్పాలని, ప్రస్తుత పయిమరి పౌలు సెంటర్ స్థానే తాలూకా ఆసుపత్రిని ఏర్పరచాలని ఆర్ టి సి. బస్‌స్టాండు నిర్మించాలని కోరుతూ మాజీ శాసన సభ్యుడు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నాగనాథ్ అమ్మెవార్ నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం హైదరాబాదు వెళ్ళి ముఖ్యమంత్రిని ఆర్థిక మంత్రిని, రెవెన్యూ మంత్రిని రవాణా మంత్రిని హోశారు లిఫ్ జనిస్‌ను కలుసుకొని వినతి పత్రాలు సమర్పించారు

యీ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు రావు భాగవ్ పేడపల్లి. లక్ష్మణ్ సేడ్ కూడా ఉన్నారు.

అధికారిక టోకు ధరల సూచిస్వల్పంగా తగ్గుదల

న్యూఢిల్లీ, జనవరి 6

గత డిసెంబరు 7వ తేదీతో అంతమైన వారంలో (1962 మార్చి నెలతో అంతమైన సంవత్సరంలో 100 పాయింట్లు ప్రాతిపదికగా తీసుకొంటే) అధికారిక టోకుధరల సూచి 818.0 పాయింట్లకు అంటే 0.1 శాతం తగ్గింది. ఇది అంతకు ముందు వారంలో 818.8 పాయింట్లు ఉన్నది. ఈ సూచి అంతకుముందు నెలలో కంటె 0.7 శాతం తక్కువగానూ అంతకు ముందు సంవత్సరంలో కంటె 22.4 శాతం ఎక్కువగానూ ఉన్నది.

విశాఖజిల్లాలో ఎడ్లబండిని లారీ ఢీకొనగా ఇద్దరి మృతి

హైదరాబాదు జనవరి 6 (పి.టి.ఐ)

విశాఖపట్టణం జిల్లా కాశపాలెం కూడలి వద్ద లారీ ఒకటి నిన్న ఒక ఎడ్లబండిని ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మరణించారు.

ఈ ఇద్దరు కూడా బండిలో ప్రయాణం చేస్తున్న వారేనని ఇక్కడి అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

మహారాష్ట్ర మధ్యప్రదేశ్‌లకు కృషిపండిత్ అవార్డులు

న్యూఢిల్లీ, జనవరి 6 (పి.టి.ఐ)

మహారాష్ట్రలోని కొల్హాపూర్ జిల్లానివాసి కంజిర్ కృష్ణపవార్ మధ్య ప్రదేశ్‌లోని బేతుల్‌వాసి నాహర్‌లాల్‌కు అఖిలభారత పంటల పోటీలలో కృషి పండిత్ అవార్డులు లభించాయి 1973-74 ఖరీఫ్ పంటలకు సంబంధించి ఉత్తమ పోటీలను ఏర్పాటు చేశారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి జగజీవన్ రామ్ సోమవారంనాడు వారికి ఈ అవార్డులను ఇస్తారు. ఈ అవార్డు పొందినవారికి మూడువేల నగదు బహుమతి కృషిపండిత్ సర్టిఫికేట్ ఇస్తారు

సవార్ హెక్టారుకు 17772 కిలోల వడను పండించారు. శ్యామ్‌లాల్ హెక్టారుకు 13999 కిలోల గోధుమను పండించారు వరి పంటలో వివరాష్ట్రకు కృషి పండిత్ అవార్డు లభించడం వరుసగా ఇది మూడవ సంవత్సరం.

ఇదే విధంగా మధ్య ప్రదేశ్ (గోధుమ) ఎం జి పాటిల్ మహారాష్ట్ర (వరి)కు రెండవ బహుమతి అనగా రూ. 12 వందల రూపాయలు లభించాయి మూడవ బహుమతి 800 రూపాయల కొప్పున కె. పూర్ణచందరావు మైసూర్ (వరి) ఆర్ టి పాటిల్ మహారాష్ట్ర (గోధుమ)కు లభించాయి.

అమరావతిలో బహుగుణ బొమ్మదర్శనం

అమరావతి, జనవరి 6 (పి.టి.ఐ)

ఆంధ్ర ప్రదేశ్‌లోని పభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ ఫొటోలు పెట్టరాదని పభుత్వ ఉత్తర్వులపట్ల నిరసనగా నిన్న బ్రాహ్మణ్ స్వీపర్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు మాజీ ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ గర్జిబొమ్మను తగులబెట్టారు

జనవరి 14వ తేదీలోగా ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని పభుత్వాన్ని కోరారు లేనిపక్షంలో 14వ తేదీన ఉపరాష్ట్రపతి జరిపే ఇక్కడికి వచ్చినప్పుడు నల్లజండాలు పదర్శన జరపాలని నిర్ణయించారు

మధ్య ప్రాచ్యంలో సైనికచర్య గూర్చి యోచించినట్టు అమెరికా ఒప్పుకోలు

వాషింగ్టన్, జనవరి 6 (పి.టి.ఐ)

చమురు ధర ఇంకా పెరుగకుండాను రాజకీయ వివాదం పరిష్కారంలో చమురును ఒక ఆయుధంగా వినియోగించుకోకుండాను నివారించడానికి మధ్య ప్రాచ్యంలో అమెరికా సైనికబలం పయోగించే విషయాన్ని గూర్చి పెంటగాన్ భోరు ఇందన వ్యవహారాల సలహాదారు డిసెంబర్ రెండవ వారంలో పరిశీలనకు నిన్న అధికారికంగా అంగీకరించారు అయితే దానిని గూర్చి ఆలోచన గా ఆలోచించ లేదని అధికారులు అన్నారు

పోరు సలహాదారులు డిసెంబర్ 14 15 తేదీలలో క్యాంప్ డేవిడ్‌లో సమావేశమై ఇందన పరిస్థితిపై విధాన నిర్ణయానికి సిఫార్సులను రూపొందించారు ఈ సిఫార్సులలో "సైనిక బలం పయోగం" చేయాలని సూచనలేదని అధికారులు చెప్పారు

కొత్త డిజైను అభరణాలు
22 క్యారెట్ బంగారం
అమ్మకం తనఖాలు తాకట్టు
నూరజ్ ఖాన్ అండ్ కంపెనీ
గుల్జార్ హౌజ్, హైదరాబాదు
ఫోన్, 42714
బోడి సంస్థ
గణేశ్ అండ్ కంపెనీ
అబిడ్‌రోడ్, హైదరాబాదు
ఫోన్, 82861
(Khan & Sons)

ఎస్ ఎస్ సి,
మరియు
ఇంటర్
1975
తరగతులు ప్రారంభించ బడినవి బాలికలకు ప్రత్యేక తరగతులు ఉదయం మరియు సాయం త్రం తరగతులు.
రావూస్ ట్యుటోరియల్స్
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు
ఫోను: 51677
(Khan & Sons)

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956లో ఎల్ ఐ సి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం సమసరించి స్థాపింపబడినది)

శ్రీ రెడి లక్ష్మారెడి, (పోస్టు) గడపాక వయా మొలుంగూరి, పాలూరాబాద్ తాలూకా కరీంనగర్ జిల్లాగారికి తమరు పెట్టిన మా జీవన్ బీమా పాలసీ నెం 37658947 పోయినదని మాకు తెలియవచ్చినది ఈ తేదీనుండి ఒక నెలలోగా జాగ్రత్తపరచి మాకు తెలియపరిచిన మాకు కొత్త పాలసీ ఇవ్వబడును.

సం/- కె వి వై శాస్త్రి
డివిజనల్ మేనేజర్

పత్రికలు: హైదరాబాదు
తేదీ 6-1-1975

(ఆర్ -5541)

కేవలం రు. 13,700 మాత్రం ఒకేఒకసారి డిపాజిట్ చేస్తే మీ కుమారుని మేము లక్షాధికారిని చేయగలము

మీ పిల్లల చదువుసంధ్యలు లేదా మీ కుమార్తె వివాహంవంటి ప్రత్యేకమైన కార్యాల కొరకు మీరు ఆదా చేయదలచుకున్నారా? అయితే మైనర్లు అలాగే మీపిల్లల పేర్లతో కార్పొరేషన్ బ్యాంక్‌వారి బాలనిధి కేష్ సర్టిఫికేట్లలో ఇప్పుడే మీరు పెట్టుబడి పెట్టడం మంచిది.

ఈ సర్టిఫికేట్లు విభిన్న గణాంకాలలో లభ్యంకావడమే వీటికి గణనీయమైన వడ్డీకూడా లభిస్తుంది

పన్నుల మదింపునుంచికూడా మీరు అదా చేసుకోవచ్చు. ఈ స్కీములో విశిష్టమైనదేమంటే చెల్లింపులను నాయిదాలవారీగాకూడా ఏర్పాటు చేసుకొనవచ్చు.

ఇప్పుడు మీరు రు. 1,000 లు పెట్టుబడి పెట్టితే అది 10 సంవత్సరాలలో రు. 2707 లకు 20 సంవత్సరాలలో రు. 7328 లకు పెరుగుతుంది.

దయచేయండి, వచ్చి మాతో మాట్లాడండి, మేము మీకింత సహాయంచేయగలమో మీకు తెలుస్తుంది.

కేరళ, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, బెంగాల్, ఢిల్లీ, గోవాలలో 150 పైగా బ్రాంచీలు కలవు.

బాలనిధి
కేష్ సర్టిఫికేట్లు

—సేవ జేయడమే జీవితాదర్శంగా భావిస్తుంది.

కార్పొరేషన్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ఉడిపి
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: మంగుళూరు.
ESTD. 1906

కోనాపురం నటరాజ యువజన సంఘం

రామాయంపేట, జనవరి 6

రామాయంపేట బాకులోని కోనాపురం గ్రామంలో నటరాజ యువజన సంఘం ఏర్పాటు చేసి ఈ సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

శ్రీయుతులు పి గాలిరెడ్డి అధ్యక్షులు పి. నర్సింగరావు పోర్యక్షులు ఎస్ వీరాచారి కార్యదర్శి కె. రామచంద్రారెడి సహాయకార్యదర్శి ఎస్. విఠలరావు సాంస్కృతిక కార్యదర్శి ఎం. జయపాల్‌రెడ్డి పక్షేమకార్యదర్శి మహిపాల్‌రెడి అటల కార్యదర్శి నరసింహారెడ్డి కోశాధికారి

ఆకాశవాణి

మంగళవారం 7-1-1975

హైదరాబాద్ -ఎ

ఉ॥ ప్రసారము 1

6.00 వందేమాతరం 6.02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తి రంజని 6.40 మా క్షేమకుశలాలు 6.45 పొలం పనులు 6.55 అంశ సమ్మేళనం 7.15 సంగీత శిక్షణ 7.30 సంగీత సుధ 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 చిత్రసీమ 8.20 ఎ జి గురుస్వామి: వయోలిన్ 9.00 సంస్కృతములో వార్తలు 9.05 వార్తలేఖ 9.10 ప్రసార సమాప్తి.

మ॥ ప్రసారము 2

12.05 లలితా వందనదన్ 12.20 హిందీ పాఠము 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.25 పాడి-పంట 1.30 పనితాబాజీ 1.59 వాతావరణ సూచన 2.10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము 3

5.30 లలితా వందనదన్, 5.08 ప్రాంతీయ వార్తలు 5.15 ఉర్దూలో వార్తలు 5.25 స్థానిక ప్రకటనలు 5.30 గ్రామసీమలు 6.55 మాటా మంతి 7.15 గ్రామసుందరేడియోగోష్ఠి 7.40 పేద్యసమాచారం 7.45 అభిప్రాయ వేదిక 8.00 వాటిక 8.30 సంగీత సుధ 9.15 వాద్యగోష్ఠి 9.45 పిల్మట్యూన్ 10.00 ఎన్. సి సత్యనారాయణ గాత్రం 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

ఉ॥ ప్రసారము 1

6.30 వందేమాతరం మంగళధ్వని తుళ్ళర అళా తేరోజాం యువజాతి 7.05 లలితగీతం 7.30 చిత్రసీమ 7.30 విద్యార్థి లోకం 8.10 కర్ణాటక సంగీతం 8.25 పిల్లగానే 9.00 దినకర్ కె కవి 9.30 ప్రసార సమాప్తి.

మ॥ ప్రసారము 2

1.45 వాద్య సంగీత 2.00 పిల్లగానే 2.20 పిల్లగానే 2.30 స్త్రీలకు (హిందీ 3.02 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము 3

యువతకు 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 చిత్రసీమ 6.10 రంగుతర 6.40 శోభన తరంగాలకు జవాబులు (ఉర్దూ) 7.00 పిల్లగానే 7.05 తరాలకు సంగీతం 7.15 క్రీడాలోకం 7.50 హిందీ కార్యక్రమము 8.25 వాద్య సంగీత 8.35 సుగం సంగీత 9.00 గిరిజాదేవి 9.30 ఎ॥ సుగ (ఉర్దూలో కార్యక్రమం) 10.30 ప్రసార సమాప్తి.

లెవీ ధాన్యం సేకరణకు తమిళనాడులో బోనస్ పథకం

మద్రాసు, జనవరి 6 (పి.టి.ఐ)

లెవీసేకరణ పథకం కింద స్వచ్ఛందంగా తమ వరిధాన్యం లెవీకోటాను ప్రభుత్వానికి అందించే రైతులకు క్వింటాలుకు పది రూపాయల బోనస్ ఇవ్వనున్నట్టు తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ నెల 15 నుండి పారంభమయ్యే సంక్రాంతి కోతకాలానికి ఈ బోనస్ పథకం వర్తిస్తుంది

ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి నిన్న వ్యవసాయ విలేకరుల సమావేశంలో ఈ సమాచారాన్ని తెలిపారు. స్వచ్ఛందంగా లెవీ వరి ధాన్యాన్ని ఇవ్వని రైతులకు ఈ బోనస్ లభించదని ఆయన అన్నారు

లెవీ ధరలు ఆయా రకాలను బట్టి క్వింటాలుకు 74 నుండి 88 రూపాయల వరకు ఉన్నాయి ప్రభుత్వం ప్రకటించిన ఈ బోనస్ పథకాన్ని రైతులు వినియోగించుకొనగలంటే ఆలాభాలాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of The Deccan Chronicle Press, 16, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nandagopal L.M.B.A. Editor Gora Sastry.



మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది

హనీబీ బ్రాందీ చవిచూడండి ఒక్కసారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి



హనీ బీ
బ్రాంది
ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!

మార్కెటింగ్ చేయువారు హెర్బర్ట్ పస్సీ అండ్ కంపెనీ
బాటిల్ చేయువారు మేక్‌డొవెల్ డిస్టిలరీస్